## తెలుగు కళాసమితి(న్యూజెర్సీ)వారి 1985 ఉగాది మినీకథల పోటీలో రు. 250 బహుమతి పొందిన రచన

# మొగలిపొత్తి

ఆదిమధ్యం రమణమ్మ

సాయం సమయం.

పిల్లగాలి చల్లగా మెల్లగా సాగుతోంది.

మాధవి డాబా మీద మాలతీ పందిరి క్రింద పుస్తకం పట్టుకు కూర్చుంది. పుస్తకంలోని విషయమేదీ బుఱ్ఱ కెక్కడం లేదు.

ప్రస్తుతానికి చదువు తప్ప బరువు బాధ్యత లేమీ లేవు మాధవికి. కాని మాధవి కాలం బరువుగా సాగుతోంది. మనసు బరువుగా వుంది. ఆలోచనలు బరువుగా వున్నాయి.

గాలికి ఆమె పైట చెదిరింది. మెళ్ళో బరువుగా వ్రేలాడుతున్న మంగళసూత్రాలు ఆమె కళ్ళబడ్డాయి.

ఈ బరువు లన్నింటికీ అవే కారణమా?

ఈ బరువు తన మెళ్ళో తూగక ముందు తనెంత ఉత్సాహంగా ఉల్లాసంగా గెంతేది. ఎంత ఉత్తేజంగా ఉండేది. ఆ రోజులు ఇప్పటికీ కళ్ళకు కట్టినట్లు ఉంటాయి.

బి. ఎ లో తన క్లాస్ మేట్స్ కొందరు తన పెళ్ళికి ముందు తన ఊరు చూస్తామని వచ్చారు. ఆ రోజు తనకి బాగా గుర్తు. ఇలాంటి చల్లని సాయంత్రమే అది. రెండెడ్ల బండిలో తోటలోకి ప్రయాణమయారు. రోడ్డు బాగాలేదు. ఎద్దులు హుషారుగా లాగేస్తున్నాయి. బండిలో మెత్తని పరుపులు పరచబడ్డాయి. బండి ఎత్తి కుదేస్తోంది. ఆ కుదుపులకి ఒకరి మీద ఒకరు తూలి పడుతూ, నవ్వులతో తుళ్ళిపడుతూ, ఎకసక్కేలు, మరెన్నో కబుర్లు.

టాపిక్ తన పెళ్ళి గురించి వచ్చింది.

"మధూ! నువ్వూ పెళ్ళి కొడుకుని కొనుక్కుంటున్నావన్నమాట" అంది సరళ.

"కాలేజీలో ఇచ్చిన ఉపన్యాసాలన్నీ నీ గుండెదాటి గోదావరిలో కలిసాయన్నమాట." అంది సుజాత.

"నీ వంటి భాగ్యవంతులు అంతంతలేసి కట్నాలు పోసి పెళ్ళికొడుకుల రేట్లు పెంచేస్తుంటే మాలాటి వారికి మామూలు పెళ్ళికొడుకులు కూడా దొరక్కుండా పోతున్నారు" అంది సుందరి.

"అబ్బ ఊరుకోండే. నేను పెళ్ళికొడుకున్ని కొనడంలేదు. ఇచ్చేదంతా మా వాళ్లు నాకే ఇస్తున్నారు. ఏదో కొద్ది లాంఛనాలు తప్ప."

"అవ్వ పేరే మునమ్మ! కట్నం అనే పేరు తీసేసి దానికే లాంఛనాలు అని పేరు పెడుతున్నారిపుడు."

"లాంఛనాలు పెళ్ళికొడుక్కి కాదే అత్త. ఆడబడుచులకి. పాపం వాళ్లూ స్త్రీలే కదా మనలా ఆ తరంవాళ్ళు చదువుకొని ఉద్యోగాలు చేయడంలేదుకదా. వంటిళ్ళల్లో భర్త అత్తమామల కనుసన్నల్లో మగ్గిపోతున్నారుకదా. పాపం వాళ్ళకి తీరని కోరికలేమైనా ఉంటే. ఇలా కొడుకుల పెళ్ళిళ్ళ ద్వారా తీర్చుకుంటారు. మన స్త్రీజాతి మీద మనకే సరియైన అవగాహనా సానుభూతీ లేకపోవడం వల్లే అనేక అనర్థాలు జరుగుతున్నాయి"

"అబ్బో స్త్రీజనోద్ధారకురాలివి బయలుదేరావు. చాలు. నీకెంత ఇస్తున్నారు—అది చెప్పు పోనీ."

"వాళ్ళు కట్నకానుకలేవీ తమకి వద్దన్నారు. మీ పిల్లకి మీ ఇష్టం వచ్చినట్లు పెట్టుకోండి అన్నారు. పెళ్ళి మాత్రం ఘనంగా చేయాలన్నారు."

"నీతోపాటు నీకిచ్చేది వారిది కాదేమిటి?"

"అదెలా అవుతుంది?"

"సరే తేలినదెంత?"

"మా అమ్మమ్మ - తన పేరు పెట్టినందుకు మా బామ్మ. మా నాన్న వీరంతా కలిపి ఇచ్చేది మూరు తులాల బంగారం. భూమి పది ఎకరాలు. తోట అయిదు ఎకరాలు"

"అమ్మ బాబోయ్ నీ సిరి చూసి విన్న చంపేస్తారేమోనే బాబూ! పేపర్లలో చూద్దాంలే" అంది రాధ

"స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటేచాలు ఎంతో వెగ్గుకు రావచ్చు. ఆపై విద్య, విజ్ఞానముంటే మరీను."

"మరి ఆ చచ్చేవారంతా అది లేకేనా?"

"తెలివి తేటలుండాలి ముఖ్యంగా జ్ఞానం. సమయానికి బుద్ధి పని చేయనందుకో

సంప్రదాయాన్ని సాహసించి దాటలేకో."

"ఉపన్యాసం చాలేగాని నువ్వు మాత్రం జాగ్రత్తగా ఉండు" అని హెచ్చరించారు.

"ఎవరో వచ్చారే మధూ" అని సుందరి పైకి వచ్చి చెప్పింది. ఆలోచనలు చెదిరిపోయాయి. క్రిందకి దిగివచ్చింది మాధవి.

ఆ వచ్చినది మామగారు. సాదరంగా ఆహ్వానించి మర్యాదచేసింది కుశలప్రశ్నల అనంతరం. "వాడేదో ఆవేశంలో ఏదో అని వుంటాడు. నువ్వూ సర్దుకుపోవాలమ్మా. ఉడుకు రక్తం వాడిది."

"వాడీ ఉడుకు రక్తమే మామగారూ. యుగాలనుంచీ ఆడది సర్దుకుపోవడం వల్లే పురుషులు యిలా తయారయ్యారు. మీ అబ్బాయి రక్తంలో వేడి ఎక్కువైపోయింది. అది చల్లార్చాలి. ఆ బాధ్యతా మీదే. చల్లారనివ్వండి చూద్దాం" అని జవాబిచ్చింది.

ఇంకేమంటాడు! ఉదాసీనంగా కాసేపు ఉండి వెళ్ళిపోయాడు. మాధవి మళ్ళీ పైకి వచ్చేసింది. ఆకాశంలో చీకట్లు ముసురుతున్నాయ్.

'తను తీసుకున్న నిర్ణయం సరియైనది. సరికాకపోతే సరి! కాదా' చీకటిలో తడుముకుంటున్నట్లు ఆలోచనలు.

'గొప్పింటి పెళ్ళిళ్ళు ఎంత ఘనంగా జరుగుతాయో అట్లాగే తన పెళ్ళి జరిగింది. పెళ్ళిలో తను జాగ్రత్తగా గమనించింది అత్తా ఆడబిడ్డలేన్న. సోదరుని పెళ్ళని స్వేచ్ఛగా తిరిగే సావకాశం లేదు వారికి. అత్తవారు, భర్తలకు హడిలిపోతూ వారి



అవసరాలు సమకూర్చడంతోటే వారికి సరిపోయింది. ఆడబిడ్డలు చవకరకం పట్టు చీరెలు కట్టారు. అత్తగారైతే. తన అత్తగారి కాలంనాటి నలిగిపోయి శిధిలావస్థలో వున్న పట్టుచీరెలు కట్టింది. భోజనం టైమ్‌లో మంచి జరీచీర కట్టడంపోయి మడి పట్టుచీర కట్టింది. మరి వారికిచ్చిన లాంఛనాలు ఏమైనట్లు? వారి వారి భర్తలు స్వాహా చేసారా?'

తను సారె చీరెలతో అత్తవారింట అడుగు పెట్టింది. మంచి మంచి చీరెలు అత్త ఆడబిడ్డల కిచ్చింది. వారెంతో మురిసిపోయారు.

'భర్త శ్రీనివాసు. కొద్ది రోజులు డబ్బు ప్రసక్తి తేకుండా కులాసాగానే గడిపాడు. ఆ తరువాత ఓ రోజు అడిగాడున వ్వుతూనే. "నీకు వంద తులాల బంగారం వుందన్నారు' ఏం చేశావ్?"

"ఆ నగలు పూర్వ కాలంవి ఎప్పుడైనా సరదాకి పెట్టుకోనేవేగాని నిత్యం పెట్టుకుని నలుగురిలోనూ తిరిగేవికావు నవ్వుతారు. ప్రమాదం కూడా. అందుకని బేంకిలో దాచుకున్నా"నంది.

"మరి పొలాల మీద వచ్చే సొమ్ము?"

"అదీ నా పేర బేంకిలో ఉంది."

"ఏం చేస్తావు దానితో?"

"మా నాన్నగారు దానితో మళ్ళీ పొలమో తోటో కొని ఆస్తి పెంచుతారు"

"పెళ్ళయాక కూడా వారి పెత్తనమేమిటి?"

"వారి పెత్తనం లేదు. ఇహ నాదే పెత్తనం."

"నీ పెత్తనమేమిటి? పెళ్ళయ్యాక నీ మీదా నీ ఆస్తి మీదా నాదే పెత్తనం?" అన్నాడు. చిరునవ్వుతో హాస్యానికన్నట్లు.

"నేనియ్యాలికదా" అంది అదే చిరునవ్వుతో.

"నీవియ్యడమేమిటి? నీవారే నిన్ను ఆస్తి నగలుతో నాకిచ్చారు."

"నన్ను మీకిచ్చినా. ఆస్తి. నగలు నాకే యిచ్చారు"

"నువు నాదానవైనపుడు. నీది నాది కాదా?"

"దానికి కొంత సమయం పడుతుంది. పెళ్ళిలో మంత్రాలు చదివి మీరు నావారుగా నేను మీ దానిగా కావడం నాంది మాత్రమే. కొన్ని సంఘటనలు. సన్నివేశాలు. మన ప్రవర్తన. చిత్తశుద్ధి దానిని బలపర్చాలి. కొంత కాలం జరగాలి"

'అమ్మో గట్టి పిండమే' అని మనసులో అనుకుని వుంటారు. అప్పటికి ఊరుకొన్నారు.

చిరునవ్వులతో సాగిన ఆనాటి సంభాషణావిషయం. రోజు రోజుకు రాజుకొని. ఆవేశ కావేషాలను పెంచింది. శృతిమించి రాగాన పడింది.

పుట్టింటి నుంచి సొమ్ము. నగలూ తెమ్మని వాసూ. ఇష్టం వున్నపుడు అవసరం వచ్చినప్పుడు తెచ్చుకుంటానని తానూ. రోజూ వాదోపవాదాలు.

చివరికి పుట్టింటికి వెళ్ళి నగలు. డబ్బు. తెస్తేగాని వీల్లేదన్నాడు. "లేకపోతేనో"— "అక్కడే వుంటావు" అన్నాడు.

'థేంక్ గాడ్! చంపే వుద్దేశ్యం లేనన్న మాట!' పెళ్ళికి ముందు రాధ హెచ్చరికలు గుర్తొచ్చి మనసులో నవ్వుకొంది. ఆ తరువాత. "నేనిప్పట్లో తేను" అంది మొండిగా.

"నేను చెప్పినట్లు చేస్తే చెయ్యి లేకపోతే గెటౌట్" అన్నాడు ఆవేశంగా.

'అక్కడే తొందరపడ్డాడు. తాను అవాక్కయింది. క్షణం ఉండరాదా ఇంట్లో అనుకొంది పెట్టెలో చేతికి దొరికిన చీరలు సర్ది— ముందు హాల్లో కొచ్చింది. చెప్పి వెళ్ళడానికత్తమామలు ఇంట్లో లేరు. గడప దాటే ముందు కాస్త తమాయించుకుని ఆగి వెనక్కి తిరిగి చూసింది. అతడలా చూస్తూ ఉండిపోయాడేగాని వారించలేదు.

"మీరు పొమ్మన్నాక మళ్ళా తిరిగి మీ ఇంటికి వచ్చేది లేదు. నేను కావాలనుకుంటే. మీరే నా దగ్గరకు రావలసి వుంటుంది" అనేసి గుమ్మం దాటింది. పుట్టింటికి వచ్చేసింది.

తండ్రి చాలా బాధపడ్డాడు. తనకి తెలియకుండా కొంత డబ్బు పట్టికెళ్ళి ఇచ్చి అల్లుణ్ని బతిమాలాడు. "నువ్వు నీ డబ్బూ కాదు. నీ కూతురు— ఆమె డబ్బు రావాలి" అన్నాడట. తాను ససేమిరా వెళ్ళనంది. "పల్లెటూరు అల్లరమ్మా"అని వాపోయారు తలిదండ్రులు.

'తాను పట్నం వచ్చేసింది. బేంకిలో డబ్బు తీసి బంగాళా కొంది ఇదే పట్నంలో యూనివర్శిటీలో చేరింది. స్నేహితురాళ్ళని సహాయంగా పెట్టుకుని చదువు సాగిస్తోంది తనకి సంతోషమూ లేదు. దుఃఖమూ లేదు. తను పుట్టింటా లేదు. అత్తింటా లేదు కాని ప్రతీది బరువుగా వుంటోంది. ఈ మంగళ సూత్రాలింత బరువా?—'

ఆలోచనల బరువులో అలసిపోయి మత్తుగా కళ్ళు మూసుకొంది మాధవి.

* * *

ఆ మరునాడు కాక మూడోనాడు అత్తగారు వచ్చింది

## కాలమ్ దాటని కథ

### మా నాన్నే గొప్ప



కమల. విమల చిన్నప్పటి నుంచి ఒక కంచంలో తిని ఒక మంచంలో పడుకునే అంతటి ఫ్రెండ్స్!

"పుణ్యం కొద్దీ పురుషుడు" అన్నట్లుగా ఇద్దరికీ ఒక ఊళ్ళోనే ఉద్యోగం చేసే మంచి భర్తలు లభించేరు.

ఒకసారి కమల. విమల కూడబలుక్కుని తమ పుట్టిళ్ళకు ఉత్తరాలు వ్రాసేరు. అక్కడ చింతపండు దొరకటం లేదనీ. ఊరగాయలు పెట్టుకునే సౌకర్యం లేదనినీ చింతపండు. ఊరగాయలు తెచ్చిపెట్టమని వ్రాసేరు.

ఇద్దరి తండ్రులు తమ కుమార్తెల ఇళ్ళకు వచ్చారు.

కమల నాన్నగారు!

## చెప్పుకోండి చూద్దాం!


"అమ్మాయీ బాగున్నావా! అస్తమానూ నిన్ను తలుస్తూనే వుంటామనుకో! నిన్ను చూడకపోతే మాకేమీ తోచదు! నువ్వు చింతపండు. ఊరగాయలు తెమ్మని వ్రాసేవు కాని ఈ సంవత్సరం ఎక్కడా పంట సరిగ్గా లేదమ్మా! నేను మీ అమ్మ ఎంతో బాధపడ్డాము నీకు ఏమీ తీసుకురాలేకపోయినందుకు!" అన్నారు ప్రేమగా.

విమల నాన్నగారు:

"విమలా నీకు చాదస్తం ఎక్కువయిందే! ఈ చింతపండుకోసం ఎంత అవస్థపడ్డానో తెలుసా! ఈ ఊరగాయలు. చింతపండు మోసుకు వచ్చేసరికి నా తల ప్రాణం తోకకి వచ్చిందనుకో! ఇవి లోపలపెట్టు" అన్నారు విసుగ్గా!!

ఇదీ సంగతి. ఎవరి ప్రేమ గొప్పదో చెప్పుకోండి చూద్దాం!!

—జయంతి కాశీ అన్నపూర్ణ



విజయవాడలో రసతరంగిణి వార్షికోత్సవం: శ్రీమధురాంతకం రాజారాం రచించిన నాటకం "ధర్మదీక్ష"లో ఒక దృశ్యం. చిత్తూరు ఆర్ట్ లవర్స్ యూనియన్ దీనిని ప్రదర్శించారు

ఆమెను చూసి మాధవి ఎంతో సంబర పడింది.

ఆదర సత్కారాలతో ఆమెను ఆపేసింది.

ఆవిడ పురాణ పతివ్రతల గాథలన్నీ ఏకరువు పెట్టింది.

మాధవి స్త్రీల చరిత్రా, అణిచివేతా, వారికి జరుగుతున్న అన్యాయాలు చెప్పి చెప్పి ఊదరగొట్టింది.

ఆవిడ కవేవీ మనసుకు పట్టలేదు.

అపుడు మాధవి-"అత్తయ్యా నేనక్కడికి రాలేను. మీరిక్కడే వుండిపొండి. రోజుకో జరీచీరె కట్టండి. నా పూర్వోత్తరపు నగలన్నీ పెట్టుకోండి. మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాను"అంది.

నగలు. చీరెల దగ్గర ఆవిడ మనసు ప్రలోభపడింది కాని వెంటనే "అమ్మో! భర్తనీ కొడుకునీ వదిలి రావడమా. చంపేయరూ" అన్నది.

"అవన్నీ నే చూసుకుంటాగా! నే చెప్పినట్లు చేయండి. మామగారు మీ చేతి వంట తినకుండా వుండలేరు మీ దగ్గరకే వస్తారు. ఇహ మీ అబ్బాయి. నన్ను చూశానా మా లక్ష్మిని చూశా. అని నా దగ్గరకే వస్తారు" అంది ధీమాగా నవ్వుతూ.

మాధవి అన్నట్టే ఆమె మామగారు మూడో రోజు వచ్చాడు అత్తయ్యనితీసుకు వెళ్ళడానికని గ్రహించింది మాధవి.

మహలక్ష్మిలా మెరుస్తున్న భార్యను చూసి నివ్వెరబోయాడతను తను ఆమెనలా ఎప్పుడైనా ఉంచాడా- పశ్చాత్తాపం మనసులో—

"మామగారూ—మీరూ ఇక్కడే ఉండిపొండీ. ఇది మాత్రం మీ ఇల్లు కాదా నేను మాత్రం మీ కోడల్ని కానా" అంది.

మబ్బు మూసిన మనసులో మెరుపేదో దూసుకుపోయినట్లయిందాయనకి. ఆశ్చర్య సంభ్రమాల్లో తలమునకలయాడు.

"వాణ్ణి తీసుకురానా" అన్నాడు.

"వద్దండీ ఆయనే వస్తారు" అంది.

గాలివిసురుగా దూసుకువచ్చాడో రోజు వాసు

తలిదండ్రుల్ని వారున్న స్థితినీ చూసి విస్తుబోయాడు.

"మంత్రించి వాళ్ళనిక్కడ కట్టిపారేసావా" అన్నాడు ఉక్రోషంతో ఊగిపోతూ.

"ఇంటి కొచ్చిన వారిని పొమ్మనడానికీ, పోతుంటే చూస్తూ ఊరుకోవడానికీ నా ప్రాణం వొప్పదు" అంది.

ఖంగుతిన్నాడు.

"కూర్చోరా అబ్బాయీ" అన్నాడు తండ్రి తనకు తెలియకుండానే ఓ కుర్చీలో నిస్త్రాణగా కూలబడ్డాడు వాసు.

తల్లి ఫలహారం తెచ్చి ఇస్తోంది. ఆమె వెనకాలే ముసిముసిగా నవ్వుకుంటూ— మంచినీళ్ళ గ్లాసందించింది మాధవి—

అతడు తలవంచి ఫలహారం చేస్తుంటే అత్తగారి చెవిలో— "మొగలి పొత్తిలా మన ఆడవాళ్ళు మెత్తగా వుండీ— అవసరమైనపుడు గిచ్చుతుంటే జయం మనదే అత్తయ్యా" అంది.